


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 6 జులై 2025 | పేజీలు 8


# తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

**కొత్త బీటి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధికారులకు ఆదేశం**


టంగుటూరు, మేజర్‌న్యూస్ : కొండపి నియోజకవర్గంలో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శనివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో విడివిడిగా మంత్రి స్వామి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అవసరమైన చోట కొత్తగా బోర్లు వేయించాలన్నారు. రామతీర్థం నుంచి మద్రిపూడి మండలంలోని పలు గ్రామాలకు త్రాగునీటి సరఫరాపై అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాల్లో పరిశుభ్రత పారిశుధ్యనికి పెద్ద పీట వేయాలని డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో నూతన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి స్వామి అధికారులను ఆదేశించారు.




కొత్తపట్నం మండలంలోని అల్లూరు గ్రామంలో స్థానిక గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఒంగోలు గిత్తల రాదాడు పోటీలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ శనివారం ప్రారంభించారు.




**దశదినకర్మలో నివాళు లర్పించిన సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి**

**ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలకు తరలివచ్చిన అభిమానులు, ప్రజలు**

**రామయ్య చిత్రపటానికి నివాళులర్పించిన, ఎమ్మెల్యేలు, ప్రముఖులు**

## డాక్టర్ కంచర్ల రామయ్య జీవితం

# ఎంతోమందికి ఆదర్శం

కందుకూరు, మేజర్‌న్యూస్: డాక్టర్ కంచర్ల రామయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ నారా భువనేశ్వరి కొనియాడారు. జూన్ 19న ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య మరణించారు. శనివారం దశదిన కర్మ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. సంతాప సభలో కుప్పం నియోజకవర్గ వారు ఏర్పాటుచేసిన హరికథ గానా మృతం అందరినీ ఆకట్టుకుంది. కళాశాల ప్రాంగణంలో డాక్టర్ కంచర్ల రామయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో నారా భువనేశ్వరి పాల్గొని రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామయ్య జీవితానికి సంబంధించిన ఏవిని నారా భువనేశ్వరి వీక్షించారు. రామయ్య జీవితాన్ని గురించి కొన్ని విషయాలు వారి కుమారుడు శ్రీకాంత్‌ను అడిగి

మిగతా 3లో

# స్వశక్తితో మహిళలు ఎదగాలి

**మహిళల ఆర్థికోన్నతికి అండగా కూటమి ప్రభుత్వం**

**ఆర్‌పిలకు ట్యాబ్‌లు, బయోమెట్రిక్ పరికరాలను పంపిణీ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజరన్యూస్ : మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలోని రిసోర్స్ పర్సన్స్‌కు 164 ట్యాబ్‌లు, డిజీ లక్ష్మిలకు 100 బయోమెట్రిక్ పరికరాలను శనివారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో పంపిణీ చేశారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఒంగోలు బ్రాంచ్ సీఈవో డాక్టర్ అల్లూరి నితిన్, గైనకాలజీ డాక్టర్ ప్రతిమ పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్లు తమ గ్రూపులకు సంబంధించిన వివరాలు, లావాదేవీలను పుస్తకాలలో కాకుండా నేరుగా ఈ ట్యాబ్‌లలో నమోదు చేయాల్సి ఉంటుందని మెప్మా పిడి చెప్పారు. తద్వారా ఆ వివరాలు ముఖ్యమంత్రి డాష్ బోర్డుకు అనుసంధానం అవుతాయన్నారు.

**రాష్ట్రంలోనే తొలిసారిగా...**

ఆస్టర్ రమేష్ యాజమాన్యం, మెప్మా మధ్య ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం మెప్మా మహిళలకు అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్యులు నిర్వహిస్తారు. చికిత్స అవసరమైన వారికి ఆయా కేసులను బట్టి 20 శాతం వరకు ఫీజులో రాయితీ ఇస్తారు. మెప్మా మహిళల కుటుంబ సభ్యులు చదువుకున్నట్లయితే వారి అర్హతను బట్టి తమ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రకాశం జిల్లాలో ఒక ప్రైవేటు ఆసుపత్రితో ఈ తరహా ఒప్పందం జరిగింది.




**మా అమ్మ కూడా ఎస్.హెచ్.జి లీడర్**

ఈ సందర్భంగా కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తన తల్లి కూడా స్వయం సహాయక సంఘ (ఎస్.హెచ్.జి.) లీడర్ అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగానూ సాధికారత సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

మిగతా 3లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 33వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 33వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటి ఇంటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు, క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలకు మంచి పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం: జడ్పిటిసి సుబ్బయ్య

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వారి సోదరుడు శివప్రసాద్ సూచనలతో జడ్పిటిసి నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం నిజాంపట్నం లైన్స్ క్లబ్ ఏరియాలో సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయా అని వారి వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయని వారి చెప్పడంతో మీ గ్రామానికి ఇంకా ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలో వివరించండి ఈ సమస్యలన్నీ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చేపడతానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో విధ్వంశమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ ప్రజలకు మంచి పరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది అన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, ఫైబర్ బోట్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి, పీతా సాయిబాబు, కన్నా మీరయ్య, బిసి సంక్షేమ సంఘం నాయకుడు కొనికి వెంకట్రావు, కేసన బాబురావు, మల్లపూడి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం మెరుగుపడాలి: పంచాయతీ అధికారి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: పారిశుద్ధ్యం నిర్వహణ మెరుగుపరిచేలా పంచాయతీ అధికారులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి కే.ఎల్. ప్రభాకర్ ఆదేశించారు. శనివారం ఆయన నిజాంపట్నం ఆకస్మికంగా సందర్శించి పంచాయతీలో ఉన్న రహదారులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించి పారిశుధ్య వాహనాలపై షెడ్డుకు తరలించాలన్నారు. పంచాయతీ వాహనాలు తక్కువగా ఉన్నచోట పాడైపోయినవి రిపేర్లు చేయించి ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోదీ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.



## విద్యార్థులకు డెంగ్యూపై అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్ర కోట గ్రామంలో జడ్పీ హైస్కూల్ వై. చెర్లోపల్లి హైస్కూల్ చిలకచర్ల ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థులకు డెంగ్యూపై అవగాహన కార్యక్రమం ర్యాలీ శనివారం నిర్వహించారు. మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేల్ మాట్లాడుతూ భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే లేచి చదువుకోవాలన్నారు. క్రమశిక్షణతో మెలగాలన్నారు. స్కూలు పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాలన్నారు. నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. చెంచు గిరిజనులు ప్రతి ఒక్కరు దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. కొబ్బరి బోండాలలో టైర్లలో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు వెంటనే డాక్టరుచేత పరీక్షలు చేయించుకొని డాక్టరు ఇచ్చిన మందులోనే వాడాలన్నారు. పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఎ.జడ్డు. వెంకటేశ్వర్ రెడ్డి. ఎం.పి.హెచ్.ఎ విల్సన్, రామచంద్ర కోట, వై.చెర్లోపల్లి, చిలకచర్ల, ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పరిష్కారానికి భూపూజ చేసిన జడ్పిటిసి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు మారిన నిజాంపట్నం ముండ్రేడు గ్రామ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సందనంగా ఎన్నో సంవత్సరాల తరబడి ముండ్రేడు గ్రామ ప్రజలకు త్రాగునీరు లేక దూరప్రాంతాల నుండి కాలినడకతో త్రాగునీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముండ్రేడు గ్రామ ప్రజల సమస్య జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన మంత్రి అనగాని గత రెండు నెలల క్రితం డబ్ల్యువెల్‌ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను పంపి ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా ఆదేశించడంతో డబ్ల్యు ఎల్ ఎఫ్ సంస్థ స్కీమ్ ద్వారా రూ 25 లక్షల వ్యయంతో నిజాంపట్నం ముట్ట చెరువు నుండి ముండ్రేడు గ్రామానికి త్రాగునీరు శాశ్వత పరిష్కారానికి శనివారం సుబ్బయ్య భూపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతమైన ముండ్రేడ్ గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కృషి ఫలితమేనని ఈ ప్రాంత ప్రజలు ఆయనకు ఎల్లప్పుడూ మీ అండదండలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, సునీల్, గ్రామ ప్రజలు ఉన్నారు.

## కూటమి పాలనలో ప్రజలు ఆనందం: ఎరిక్షన్





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల గ్రామంలోని అమ్మ వారి శాల బజార్లో టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు బ్రహ్మం చౌదరి టిడిపి అధ్యక్షులు ఏరువా మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు మూడవ రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వార్డు నాయకులు పూల మాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి యాప్ నందు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పరిశీలకులు బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవ ప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. తెలుగుదేశం నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, మాజీ సర్పంచ్ వెచ్చ హరి గోపాల్, లాయర్ కాశయ్య, జెడి లక్ష్మయ్య, ఎస్కే మాబు, దొడ్డ శేషాద్రి, ఎస్కె మంజూరు, ఈదర మల్లయ్య, చంటి, దేసు నాగేంద్రబాబు, రావికింది నరసింహారావు, దేవయ్య, తంగిరాల చెన్నారెడ్డి, డీకే రఫీ, పఠాన్ ఖాన్, ప్రజలు, క్లస్టర్ యూనిట్, బూత్, ఇంచార్జ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటం అభినందనీయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.శనివారం ఆయన భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా రాష్ట్రం అభివృద్ధి కోసమే కృషి చేస్తున్నారు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు. గతంలో వైయస్ రాజశేఖర రెడ్డి, జగన్‌రెడ్డిలు జర్నలిస్టులను అణచివేయడానికి చీకటి జి.ఓ.లు తీసుకు వచ్చారు అని శ్రీనివాసరావు తెలిపారు. పత్రికా స్వేచ్ఛను కాల రాసిన సిఎంలు చరిత్రలో వైయస్సార్, జగన్‌లు మాత్రమే అని పేర్కొన్నారు.




## వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

నగరం, మేజర్ న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని పూజించటం వలన సకల సౌభాగ్యాలు కలుగుతాయని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లేపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చకులు శానం సౌభాగ్యరావు నిర్వహించారు. అనంతరం భక్తులకు డాక్టర్ సూర్యదేవర యదుపూర్వచంద్రప్రసాద్–శ్రీజగన్మోహిని దంపతులు సమకూర్చిన అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో శానం శివకుమారి, కొండపల్లి రాధాకృష్ణ, శానం తులసీరాం, ఐనంపూడి శివయ్య తదితరులు పాల్గొన్నారు.



## తన కొడుకు భూమి తనకే కావాలని అధికారులకు తండ్రి వినతి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేళ్లముడుపు గ్రామానికి చెందిన ఊస వేమయ్య అతని కుమార్తెలు నాగమ్మ, రామలింగమ్మ తమ ఆవేదనను స్థానిక తహసిల్దార్‌కు చెప్పుకునేందుకు కార్యాలయానికి వచ్చారు. వేమయ్యా కుమారుడైన యేసు రత్నంకు గతంలో మూడు ఎకరాల భూమిని తండ్రి వేమయ్యా రాసి ఇచ్చాడు. కూతుర్లు అందులు కావడంతో పాటు వేమయ్యకు ఆరోగ్యం క్షీణించింది. అనారోగ్యంతో ఉన్న తమను పోషించాలని ఒప్పందంతో కొడుకు యేసురత్నంకు మూడు ఎకరాల భూమి రాసి ఇచ్చారు. కొన్ని నెలల క్రితం ఏసురత్నం ఓ ప్రమాదంలో మృతిచెందాడు. అప్పటినుంచి యేసు రత్నం భార్య తన భర్తపై ఉన్న భూమిని తన పేరున రాయించుకునేందుకు ప్రయత్నిస్తూ తమను పట్టించుకోవటం లేదని బాధితులు తహసీల్దారులు కలిసి ఎందుకు వచ్చారు. తన అన్న పేరు పైన ఉన్న మూడు ఎకరాల భూమిని ఆమె పేరున రాయవద్దని అధికారులను కోరారు. తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించి తమ ఆవేదన వెల్లబుచ్చారు. తన కోడలు పేరిట తన కొడుకు భూమి రాయవద్దని యేసు రత్నం తండ్రి వేమయ్య అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాడు.



# స్వశక్తితో మహిళలు ఎదగాలి

**మొదటి పేజీ తరువాయి**

తీసుకుంటున్నట్లు చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 20 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు.

### గౌరవం.. గుర్తింపు

మహిళలకు గౌరవంతో పాటు ప్రత్యేక గుర్తింపు కూడా ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు చెప్పారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మహిళలకు ఆస్తిలో వాటా వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని చెప్పారు. ఆయన కృషికి నిదర్శనమే నేడు స్వయం సహాయక సంఘాల మహిళల విజయాలు అని వ్యాఖ్యానించారు. ఎస్ హెచ్ జి మహిళలు 10 మందికి ఉపయోగపడేలా ఉండాలని, జిల్లాను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. తద్వారా సమాజంలో ఎస్ హెచ్ జి మహిళకు గౌరవం పెరుగుతుందన్నారు. పీ -4 పథకం కింద లబ్ధి పొందేందుకు ఒంగోలు నియోజకవర్గంలో 10,700 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. ఎలాంటి సహకారం కావాలన్నా వ్యక్తిగతంగా తాను అండగా ఉంటానని, ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన సహాయం అందేలా చూస్తానని మెప్మాకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. డాక్టర్ అల్లూరి నితిన్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సదుపాయాలను, రాయితీల వివరాలను వెల్లడించారు. ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా మహిళలకు వచ్చే సమస్యల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ ప్రతిమ ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఐ.బి. ఫణి కుమారి, బి.ఎల్. రాణి, ఏవో వినీల్ కుమార్, మెప్మా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భారతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డాక్టర్ కంచర్ల రామయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి**

ఆమె తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ను, వారి సోదరుడు డాక్టర్ విజయ శ్రీనివాసరావు, రామయ్య సతీమణి ధనమ్మను ఆమెను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్యమైన రైతు కుటుంబంలో జన్మించి, వ్యాపారవేత్తగా, పాత్రికేయునిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రకాశం కాలేజీని స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను చేరువ చేశారని కొనియాడారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ తన తండ్రి రామయ్య స్ఫూర్తితోనే తాము ఈ స్థాయిలో ఉన్నామని, తాము కష్టంలో ఉన్నప్పుడు అండగా ఉన్న కుప్పం ప్రజలకు, కందుకూరు నియోజకవర్గ ప్రజలకు తమ మిత్రులకు ఎంతో రుణపడి ఉన్నామన్నారు. తాను తన సోదరుడు తండ్రి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నారా భువనేశ్వరికి శ్రీకాంత్ కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. దండోరా దాస్ సభా అధ్యక్షతన జరిగిన సమావేశంలో గాయకుడు చలంచర్ల సుబ్బారావు కొన్ని శ్లోకాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు రామయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే విఎన్ విజయకుమార్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారామ్, టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్‌దామోదర్, సినీనటులు దిల్‌రాజు, గిరిబాబు తనయుడు రవిబాబు, మాజీ శాసనసభ్యులు హరిబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ, మాజీ ఎంపీపీలు పోటు పెదబాబు దంపతులు, చదరవాడ చంద్రశేఖర్, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వారు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రముఖులు రామయ్యకు నివాళులర్పించారు.

# ఐక్య ఉద్యమాలతోనే వ్యవసాయ కార్పొరేటీకరణను అడ్డుకోగలం

## అమెరికాతో భారత్ వ్యవసాయ ఒప్పందం అత్యంత ప్రమాదకరం

## సెమినార్‌లో ఆలిండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు ఆమ్రారామ్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని, దీనికి రైతాంగ ఐక్య ఉద్యమాలే ఏకైక మార్గమని ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు, రాజస్థాన్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు ఆమ్రారామ్ పిలుపునిచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన కార్పొరేటీకరణ వ్యవసాయ రంగంపై ప్రభావం అంశపై సెమినార్ నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ఆయన ముఖ్యవక్తగా పాల్గొన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలుకు హామీ ఇచ్చిన ప్రధాని మోడీ, కమిటీ అమలుకు రైతాంగ ఉద్యమానికి దారితీసే పరిస్థితులను సృష్టించారని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పాటు ఢిల్లీలో రైతు సంఘాల ఐక్య ఉద్యమంతో సాగిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతులు శాంతియుతంగా తమ ఆందోళన తెలుపుకునేందుకు ఢిల్లీకి రానీయకుండా అత్యంత పాశవికంగా పోలీస్ బాలగాలతో అడ్డుకునే ప్రయత్నం చేసినా, కేంద్రమంత్రి తనయుడు కారుతో రైతులను కిరాతకంగా తొక్కించి ప్రాణాలు తీసినా, బుల్లెట్లతో కాల్పులు జరిపి వందలమంది రైతుల ప్రాణాలు తీసి, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినప్పటికి, రైతాంగం సంయమనం పాటించి నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేలా పోరాటం చేసిన అంశాన్ని గుర్తు చేశారు.

60 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడిన రైతాంగం నెలలు తరబడి ఢిల్లీ శివారుల్లో ఎండల్లో, వానల్లో గుడారాల్లో మగ్గుతూ చారిత్రక ఉద్యమం నడిపినట్లు పేర్కొన్నారు. పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి,సెనగ వంటి పంటలని గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ రైతు సంఘం నేతలు ఆయనకు వినతిపత్రాలు అందించారు. ఈ సెమినార్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర రెడ్డి, కిసాన్ సంయుక్త మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు ప్రవేశపెట్టిన ఎనిమిది తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది.



# ఏకెయు వీసిని కలిసిన సంజయ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతనంగా ఏర్పడిన ఆంధ్రకేసరి యూనివర్సిటీలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల పనితీరును స్వయంగా పర్యవేక్షణ చేసేందుకు ఒంగోలు వచ్చిన ఎన్.ఎస్.ఎస్ రీజినల్ డైరెక్టరేట్ ప్రతినిధి ఎన్.సంజయ్‌కుమార్ శనివారం ఏకెయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల పనితీరు, నిధుల కేటాయింపు, దత్తత తీసుకున్న గ్రామాలలో విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చేపడుతున్న కార్యక్రమాల గురించి మాట్లాడారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు పని చేస్తున్న తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సంజయ్‌కుమార్ ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్‌కుమార్‌ను హృదయ పూర్వకంగా అభినందించారు.

# కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు సుపరిపాలన: ఎమ్మెల్యే బిఎన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఏడాది పాలనలోనే అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి చీమకుర్తి మండలంలోని చంద్రపాడులో 'సుపరిపాలను తొలి అడుగు'లో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెట్టింపు సంక్షేమాలను అమలు చేసిందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో అభివృద్ధిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎమ్మెల్యే ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకంతో ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ 13 వేలు అందిస్తున్నామన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అందిస్తున్నామన్నారు. ఆగస్టు నెల నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సుపరిపాలను తొలి అడుగు కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాదు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, దొడ్ల సుబ్బారావు, డి.వెంకట్రావు, ఇ.ఏడుకొండలు, వేల్పుల శ్రీనివాసులు, కె.లోకేష్, కరుణాకర్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కె.ఆంజనేయులు, ఎన్. శ్రీకాంత్, ఎం.శేషయ్య, శేఖర్‌రెడ్డి, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలను నియంత్రించాలి: ఎస్పీ దామోదర్

టంగుటూరు, మేజర్‌న్యూస్ : పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. శనివారం ఎస్పీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ఆవరణాన్ని, గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇలానే కొనసాగించాలన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, ఇతర వస్తువులు తనిఖీ చేసి వాటిని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి



చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా గౌరవంగా నడుచుకోవాల న్నారు. ప్రతి ఫిర్యాదుపై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ అకస్మిక తనిఖీలో ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండురంగారావు, టంగుటూరి ఎస్సై నాగమల్లేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.



## సిమెంటు రోడ్డుకు భూమి పూజ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణం నుండి పాములపల్లె గ్రామానికి రూ. 1,80,0000-00 కోటి ఎనభై లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ రోడ్డుకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి టిడిపి ముఖ్య నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

### 16వ వార్డులోనే పాముల పల్లె రోడ్డులో...




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణం, 16వ వార్డులో పాములపల్లె రొడ్డులో రూ. 39,00000-00 ముప్పై తొమ్మిది లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అంతేకాకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎంపి, ఎమ్మెల్యే పూజలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిద్దలూరు పర్యటనకు విచ్చేసిన ఎంపీ మాగుంటకు మొదటగా పట్టణ ఆర్యవైశ్య సోదరులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఆర్యవైశ్య సోదరుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ మాగుంట మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, తమకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులంతా తన కుటుంబ సభ్యులని, చిన్నప్పటి నుంచి అన్నదమ్ముల వలె పెరిగామని, ఒక ఇంటి సభ్యుల వలె ఉన్నామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్య సోదరుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ పెద్దలు గిద్దలూరు పట్టణంలో ఆర్యవైశ్యలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఎంపీ, ఎమ్మెల్యే లకు తెలుపగా గిద్దలూరు పట్టణంలో స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సోదరులు ఎంపీ మాగుంటకు, ఎమ్మెల్యే ముత్తుములకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# ప్రజల స్థితిగతుల మెరుగుపరిచేందుకే పథకాలు: కలెక్టర్







**సూర్యా ప్రతినిధి బాపట్ల:** ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలను అధికారులు ఎందుకోచ్చుకొని వారి స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో వివిధ పథకాల ద్వారా అధికారులకు యంత్రాలు చెక్కులు పంపిణీ చేశారు. ప్రజల జీవనోపాదులు మెరుగుపరుచుకోవడానికి నగ్మా శాఖ ద్వారా చీరాల మండలంలో 2, బాపట్ల మండలంలో 2 ఎలక్ట్రికల్ ఆటోలను ముద్ర రుణం కింద జిల్లా కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ లబ్ధిదారులకు అందజేశారు. రాపిడో సంస్థ అనుసంధానం ద్వారా రూ. 56,000 ప్రోత్సాహకం అందుతుందని చెప్పారు. యూనిట్ ఖరీదు రూ. 3,53,000 ఉందని అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 664 సభ్యులకు బ్యాంక్ లింకేజ్ పథకం ద్వారా 3686 మందికి శ్రీనిధి పథకం ద్వారా 384 మందికి, లక్ పతి దిది ద్వారా 14 మంది సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా రూ. 53 కోట్ల 42 లక్షలు చెక్కును మెప్మా ద్వారా 340 మందికి స్వయం సహాయక గ్రూపు సభ్యులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న మధ్య తరహా రుణం కింద రూ. ఐదు కోట్ల 20 లక్షల రూపాయలు చెక్కులను అందించారు. డీఎంఎఫ్ నిధుల నుండి సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు రెసిడెన్షియల్ పాఠశాలలకు పోస్టుమెట్ హాస్టళ్లకు మొత్తం 68 యూనిట్లకు 8 సీసీ కెమెరాలు చొప్పున 54 కెమెరాలను రూ. కోటి 47 లక్షలు వేచించి వారికి అందజేశారు. సాంఘిక సంక్షేమ వస్తే గృహంలో 1227 మంది విద్యార్థులకు రూ. కోటి 18 లక్షలు వెనుకబడిన తరగతులు గృహంలో 925 విద్యార్థులకు రూ. 57 లక్షల ఇరవై రెండు వేలు వేచించి స్టడీ చైర్స్, పూరి మేకర్స్, బాండీలు ఆర్ఓ ప్లాంట్లు వేడి నీళ్ల కేసులు ఎయిర్ కూలర్లు క్లాత్ మిత్ర శానిటేషన్ కార్మికులకు డిఎంఎఫ్ నిధుల నుండి రూ.47 లక్షలు వేచించి ఐదు రకాల భద్రత పరికరాలను అందజేశారు. వ్యవసాయ డ్రోన్ల వినియో గంలో ఒక్కొక్క గ్రూప్లో ఐదుగురు సభ్యులు ఉంటారని ఒక యూనిట్ ఖరీదు రూ. 9,80,000 అందులో గ్రూప్ తో 80 శాతం సబ్సిడీ కింద రూ. 7,84,000 వస్తుందని రుణం రూ. 1,96లో అదేవిధంగా పవర్ ప్రేయర్లు బ్యాటరీ స్ప్రేర్లతో లబ్ధిదారులకు 80% సబ్సిడీ వస్తుంది అని తెలిపారు.5 గురు సభ్యులకు సిసిఆర్సి కార్డులు అందజేశారు. అలిమ్కో కాన్పూర్ వారి ద్వారా విభిన్న ప్రతిభావంతులలో ఇద్దరికీ మోటార్ సైకిళ్లు ఒకరికి ట్రై సైకిల్ నలుగురికి వీల్ చైర్లు ఇద్దరికీ వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ దేబోరా, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డీవో గ్లోరియా, కమిషనర్ రఘునాథ్ రెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ఇంక్వూజు ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ జోష్న తదితరులు పాల్గొన్నారు.

# వెల్లటూరులో సుపరిపాలన తొలిఅడుగు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా భట్టిప్రోలు మండలం వెల్లటూరులో లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. వెల్లటూరు గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి,అలాగే వారు ఎదుర్కొం టున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజే శారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. అనంతరం అనంతరం గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువె ళ్ళాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకుల మీద ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో వంగ సామి రెడ్డి,వేమూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,ఎంపీటీసీ వెంకటనారాయణ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,వాకా శేషబాబు, వేములపల్లి జగన్నాథం,భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడాదిలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే కందుల





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని 29వ వార్డ్, మార్కాపురం మండలంలో రాయవరం గ్రా మం, పొదిలి మండలంలో అన్నవరం గ్రామం, కొనకన మిట్ల మండలంలోని పెదారికట్ల గ్రామంలో పార్టీ శ్రేణు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెడలి పాంప్లెట్లు పంచి భూత్ ఇన్చార్జిలతో మై టిడిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుం బంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యా ర్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా, పెన్షన్లతో వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.



## వైభవంగా స్వామివారి కళ్యాణం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉల్లగల్లు గ్రామంలో శనివారం గోవింద నామస్మరణతో మారు మ్రోగింది. శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 18వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్వామివార్లకు కళ్యాణం ఆలయ అర్చకులు నరసింహ పంతులు ఆయన బృందం ఘనంగా నిర్వహించింది. వార్షికోత్సవం సందర్భంగా దేవాలయాన్ని వివిధ రంగులతో అలంకరించారు ఉదయం నుండి స్వామివారి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. పుల్లగల్లు గ్రామంలో పాటు పరిసర గ్రామాల ప్రజలు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.. 12.05గంటలకు స్వామివారి కల్యాణమును వేద పండితులు నిర్వహించారు. ఉత్సవా ఊరేగింపు బలిహరణ ధ్వజారోహణం కార్యక్ర మాలను నిర్వహించారు. ధ్వజ స్థంభం, హెూమంల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. అర్చక స్వాములు గోత్రనామాలతో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా భక్తులు కోలాట ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వారాహి అమ్మవారికి పూజలు



దర్శి, మేజర్‌న్యూస్: అం గరంగ వైభవంగా పోలేరమ్మ తల్లి వారాహి పూజా కార్యక్ర మలను భక్తులు నిర్వహిం చా రు. దర్శి పురపాలక సంఘం శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవ స్థానంలో సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు పోలేరమ్మ తల్లి వారాహి పూజ, కుంకుమ పూజ, అఖండహెూమం పూజ కార్యక్రమంను భక్తులు నిర్వహించారు. వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో పుణ్య దంపతులు, మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే కందుల




పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్నవరం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో మొదటి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం దివాలా తీసిందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిందన్నారు. గతంలో రూ.3వేలు ఉన్న పెన్షన్ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఏకంగా 4000 చేసి ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ. 15వేల రూపాయలు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి అందరి మన్ననలు పొందుతుంటే, ఓర్వలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం రైతులకు కందుల మినీ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి పులి శ్రీలత, పులి వెంకటేశ్వర రెడ్డి, కట్ట బ్రహ్మ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, ఏఎంసి చైర్మన్ ఇమాం సాహెబ్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఉప్పలపాడు నీటి సంఘం అధ్యక్షుడు ఉలవ గోపి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, దర్శి వ్యవసాయ సంచాలకులు కే బాలాజీ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మద్దిరాల నర్సారెడ్డి, పుట్ట ఏడుకొండలు, మండల యువ నాయకులు దోర్నాల అంజిరెడ్డి, పులి చిన్న నాగిరెడ్డి కాకనూరి బ్రహ్మారెడ్డి బాబురావు చెన్నకేశవులు, వై చిన్నారెడ్డి, పి సుబ్బారెడ్డి, కృపారావు ,జేమ్స్ ,గుంటూరు కోటయ్య, చిట్టిబాబు, వెంకట నరసింహారావు, బొంత శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందం: ఎమ్మెల్యే ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెలిగండ్ల హరిజన పాలెం ఇందిరానగర్‌లో శనివారం ఓటమి ప్రభుత్వ ఏర్పాటు సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు పథకాలు అంది స్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో కోటం ప్రభుత్వం ఎన్నో అద్భుతాలు సాధించిందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, నియో జకవర్గ రైతు అధ్యక్షులు కేవలం ఇంద్రభూపాల్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండు విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి అధ్యక్షులు కారిపూడి కృష్ణారావు, పంచాయతీ నాయకులు చిట్టి నరసరావు, మండల రైతు అధ్యక్షులు కాశయ్య పాల్గొన్నారు.

## కంచర్ల రామయ్య చిత్రపటానికి నివాళులర్పించిన చంద్రశేఖర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ కంచర్ల రామయ్య చిత్రపటానికి టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామయ్య కుమారుడు తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రభుత్వ విప్, కుప్పం నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్‌ను, వారి కుటుంబ సభ్యులను చంద్రశేఖర్ పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరుకు చెందిన పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ధ్యేయం

## త్వరలో పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ఎలక్ట్రికల్ బస్సులు జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోను ఆయన సందర్శించి, అక్కడ ప్రయాణికులకు అందిస్తున్న సేవలను దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు వాహనాలు అందిస్తున్న సేవల కంటే ఆర్టీసీలో మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం కోసం దశలవారీగా కూటమి ప్రభుత్వం ఆర్టీసీలో కరెంటు బస్సులను తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి డిపో ఆవరణలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి కర్ణాటక, తెలంగాణ కంటే మెరుగైన విధంగా మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం కల్పించడం కోసం అధ్యయనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆయన డిపో ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికులకు డిపో ఆవరణలో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. డిపో ఆవరణలో క్యాంటీన్, మరుగుదొడ్లను ఆయన స్వయంగా పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తొలుత బిజెపి నాయకులు జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డికి పూల బొకేలు అందించి తన స్వాగతం పలికారు. అనంతరం యూనియన్ నాయకులు సురేష్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకర్రావు, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బిజెపి మండల కన్వీనర్ దోర్నాల రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి మాకినేని అమర సింహా, టిడిపి నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు, బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, సయ్యద్ ఖాదర్ బాషా, షేక్ రఫీ, ఎస్ చంద్రశేఖర్ , మహేష్ ,డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: వినూత్నమైన ఆలోచనలతో పరిశ్రమలు స్థాపించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని పరిశ్రమల అభివృద్ధిలో అగ్రపథంలో నిలిపే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్, డిజె లక్ష్మిలకు ట్యాబ్‌లు, బయోమెట్రిక్ మెషిన్లను ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.రిసోర్స్‌పర్సన్స్ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించి, మంచి గుర్తింపు పొందాలని చెప్పారు. కృషి, నిబద్ధత వల్లనే మన నియోజకవర్గం రాష్ట్రంలో గుర్తింపు పొందుతున్నదన్నారు. సృజనాత్మక ఆలోచనలు తీసుకొచ్చి స్వయం సంపన్నులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి పొట్లూరి శ్రీహరి, సిఓ రమణమ్మ, పలువురు పాల్గొన్నారు.

# స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్

## వసతులు పరిసరాలు పరిశీలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పోలీసుస్టేషన్‌ను శనివారం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ వసతులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషనులో రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు నేరనివారణ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ఎస్పీ తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి పెండింగులో లేకుండా పరిష్కరించడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా మహిళలు బాలికలపై జరిగే అకృత్యాలకు ప్రాధాన్యత ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని హెల్మెట్ వాడకం ఫలితాలు గురించి ప్రజలకు వివరించాలని అదేవిధంగా సమాజంలో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు గురించి కళాశాల విద్యార్థులకు యువకులకు ప్రజలకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారంచేసి డ్రగ్స్ రహిత సమాజస్థాపనకు కృషి చేయాలని ఫిర్యాదుదారులను మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఫ్రెండ్లీపోలీస్ భావన కలిగించి న్యాయంజరిగేలా చూసి పోలీసువ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని గ్రామాల్లో సీసీటీవీలు ఏర్పాటు, శక్తియాప్, డయల్ 112, సైబర్ నేరాల గురించి ప్రజలకు వివరించి పోలీసుశాఖకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ వెంట కనిగిరి డియస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్, యస్‌బిసిఐ రాఘవేంద్ర, పామూరు సిఐ భీమానాయక్, స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్, సిబ్బంది ఉన్నారు.





సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సుపరిపాలనకు తొలిఅడుగు విజయవంతం చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు వివరించడానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముందుగా టిడిపి అధిష్ఠానం ముద్రించిన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ సంవత్సరకాలంలో రాష్ట్రప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేసి సుపరిపాలన అందించినట్లు ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమపథకాలు గురించి విస్తృత ప్రచారం చేయాలని సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం విజయవంతం చేయాలని టిడిపి శ్రేణులకు తెలిపారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు బత్తుల రమణ య్య(సర్పంచ్), తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, సర్పంచులు శ్రీరాంపద్మావతి, కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, బొబ్బూరి రమేష్, జె.లక్ష్మీదేవి, ఏ.రామకృష్ణంరాజు, డాక్టర్ షేక్ అక్బర్, బత్తుల వెంకటాద్రి, కె.యేసరత్నం, బండారు వెంకటరామయ్య, నన్నసాని వరలక్ష్మయ్య, కె.యం. బాషా, శేఖర్, డి.ఆదినారాయణ, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి శాంతి కల్యాణం

అద్దంకి, మేజర్‌న్యూస్. సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము నందు స్వామివారి జన్మ నక్షత్రం అయినటువంటి స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి వారికి శాంతి కళ్యాణ మహోత్సవము శనివారం కన్నుల పండువగా జరిగింది. వివాహ, ఆరోగ్య, సంతాన, కుజదోష సమస్యల నివారణకు ఈ కళ్యాణ క్రతువులో పాల్గొన్నచో దోష నివారణ జరుగునని అర్చక స్వాములు తెలియజేశారు. ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ఈ కళ్యాణము జరపబడుతుందనీ, ఈ కళ్యాణంలో పాల్గొను దంపతులు 1116/- చెల్లించి కళ్యాణంలో పాల్గొనగలరనీ ఆలయ ఈఓ మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం భక్తులందరికీ ప్రసాదం అందించారు.



## 10న మెగా పేరెంట్స్ సమావేశం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఈ నెల 10న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఎంఈఓ -2 సీవీ రమణారెడ్డి అన్నారు. స్థానిక ఎంపీఎస్ బేస్తవారిపేట (మెయిన్) పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అందరూ సమావేశానికి హాజరయ్యేలా చూడాలని, విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులుకు సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, పాఠశాలల వసతులు, సౌకర్యాలు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఐఐఈఏ 75వ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏఐఐఈఏ 75వ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింగరకొండ లోని వృద్ధాశ్రమంలో వృద్ధుల భోజనానికి అవసరమైన సరుకులు అందించారు.అనంతరం బదిరుల పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలతో పాటు స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం డివిజనల్ జాయింట్ సెక్రెటరీ ఆర్ వి ఎస్ రామిరెడ్డి, డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ పారా శ్రీనివాసరావు, అద్దంకి ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మాధవ కృష్ణ, ఉద్యోగుల సంఘం నాయకులు, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుంచి పడి వ్యక్తి మృతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనంపై వెళ్తూ వాహనం అదుపు తప్పడంతో వ్యక్తి కింద పడి ప్రమాదవశాత్తో మృతి చెందిన సంఘటన మండలంలోని బావాజీ పాలెం గ్రామంలో శనివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో జరిగింది. నిజాంపట్నం ఎస్ఐ కే. తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం ఆముదాలపల్లి గ్రామానికి చెందిన నర్రా మణికంఠ కృష్ణ కుమార్ (24) తెనాలి వెళ్లి తిరుగు ప్రయాణంలో తన సొంత గ్రామం అముదాలపల్లి వచ్చే క్రమంలో బావాజీపాలెం సమీపంలో ఉన్న స్మశాన వాటిక మలుపు వద్ద ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ అదుపుతప్పి మణికంఠ బైక్ పై నుండి కింద పడటంతో అతను తలకి బలమైన దెబ్బ తగిలి గాయం అవ్వడంతో మణికంఠ అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుని తండ్రి నర్రా రాధాకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వర్షాకాలం నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని ఎంపీపీ లలిత కుమారి తెలియజేశారు. శనివారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ ముఖ్యంగా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులను ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఎప్పటికప్పుడు మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలని చెప్పారు.ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ద్వారా డయేరియాను అరికట్టాలని అన్నారు.సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని,కొన్ని శాఖల సిబ్బంది హాజరు కాకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల గురించి ఎంపిటిసి సభ్యులకు సమాచారం అందించకపోవడంపై అధికారులను నిలదీయడం జరిగింది.ఈరోజు సమావేశంలో ఆయా పనులకు సంబంధించి తీర్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. సమావేశంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, ఏవో సిహెచ్.జలజ,వైస్ ఎంపీపీలు,ఎంపిటీసీ సభ్యులు, సర్పంచులు,మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలి: సిపిఐ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: విద్యుత్ చార్జీల పెంపుదలను తగ్గించి, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలని గిద్దలూరు నియోజకవర్గం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమితిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపడంపై రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం బేస్తవారిపేటలో సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కె.వి. రమణ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీలు పేరుతో రూ.15,485 కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపిందని విమర్శించారు. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను వ్యతిరేకించడంతోపాటు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న ఈనాటి ముఖ్యమంత్రి పట్టుబట్టిన విషయం అందరికీ తెలిసిందేనని, అధికారంలోకి వచ్చాక ఎడాపెడా విద్యుత్ ఛార్జీలను వడ్డించడంతోపాటు గృహ వాణిజ్య వినియోగదారులపై భారం మోపారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసెఫ్, రైతు సంఘం అధ్యక్షులు జక్కా అంకయ్య, ఏఐటీయూసీ నాయకులు యోగయ్య పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌లో 736 కేసులు పరిష్కారం



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కోర్టుల సముదాయములో బాపట్ల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ ను చైర్మన్ మండల న్యాయ సేవాధికార కమిటీ, బాపట్ల ఆరవ అదనపు జిల్లా జడ్జి కే శ్యాంబాబు సమక్షంలో నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్క రించడానికి నాలుగు బెంచీలను ఏర్పాటు చేసి మొత్తము 736 కేసులను పరిష్కరించడం జరిగింది. అందులో 32 సివిల్ కేసులు, 697 క్రిమినల్ కేసులు, 7 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించడం జరిగింది. మొత్తము రూ. 98,42,989/- లు లావాదేవీలు జరిగినవి. న్యాయమూర్తులు గా బాపట్ల ఆరవ అదనపు జిల్లా జడ్జి కె. శ్యాం బాబు, జి వాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. పవన్ కుమార్, అద నపు సీనియర్ సివిల్ జడ్జ్ జి. రేణుక లత, అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు కేసులను పరిష్కరించారు. అడిష నల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. గవిని శ్రీని వాస రావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల అవినాష్, లోక్ అదాలత్ మెంబర్లుగా వై .నరేష్ బాబు, సి. ప్రేమ్చంద్, డిహెచ్ బెంజ్, డి.కిషోర్‌బాబు వ్యవహరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ కు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషను శనివారం జిల్లా ఎస్పీ దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్ ఉన్న కేసులను తొందరగా పరిష్కరించాలని కనిగిరి డిఎస్పికి సూచించారు. అనంతరం స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించి స్టేషన్ పరిధిలో గురించి సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాళీ స్థలాలని పోలీస్ వాటర్ వస్తుంది కలుస్తారాల్ని పరిశీలించి త్వరలో నిధులు మంజూరు చేసి ఆ ఖాళీ స్థలంలో ఎస్సై నివాస భవనాన్ని నిర్మించుటకు ప్రతిపాదకులు పంపిస్తానని కానిస్టేబుల్‌కు త్వరలో నిర్మిస్తానని ట్రైన్‌కి ప్రతిపాదన పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కనిగిరి డిఎస్పి పామూరు సిఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## వైసిపి టౌన్ అధ్యక్షులుగా ఆడకా గంగయ్య

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా ఎన్నికయినా ఆడకా గంగయ్యకి వైసీపీ యువనాయకులు గర్నెపూడి రవి చంద్ర సన్నీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా నియమితులైన గొట్టిపాటి ప్రేమయ్య, అట్లూరి కృష్ణ రావు, నూకతోటి శామ్యూల్‌కి పర్చూరు నియోజకవర్గ ఐటి సెల్ కన్వీనర్ గర్నెపూడి రవిచందు (సన్ని), తమ్ములూరి సురేష్, భూక్యా చిన్నా నాయక్, అట్లూరి వెంకయ్య, ఉలాస గాంధీ, గొట్టి పాటి రవి కుమార్, యలగాల శ్రీను, మర్రి పెద్దన్న అంగి రేకుల ఏడుకొండలు, ఆర్మల్ల పోతురాజు, మరియదాస్, క్రాంతి కుమార్, గేరా మణిప్రసాద్, గొట్టిపాటి సుబ్రమణ్యం, మార్టూరు గ్రామ పార్టీ ముఖ్యనాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## లోక్ అదాలత్‌లో 57 కేసులు రాజీ

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పుల్లలచెరువు పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులలో మార్కాపురం కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 57 కేసులను రాజీ చేశారు. మార్కాపురంలో లోక్ అదాలత్ నిర్వహించి కక్షిదారులను విచారించి కేసులను పరిష్కరించారు. కేసులు సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ ఎంతో దోహదం చేస్తుందని న్యాయ మూర్తులు అన్నారని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.

# గిద్దలూరు-రాచర్ల రైల్వే గేట్ బ్రిడ్జి త్వరగా నిర్మించాలి: బిజెపి



గిద్దలూరు మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ఎం పి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంఎల్ఏ ముత్తు ముళ్ళ అశోక్‌రెడ్డిలను గిద్దలూరు పట్టణంలో కలసి గిద్దలూరు పట్టణ శతాబ్దాల సమస్య రా చర్ల రైల్వే గేట్ ద్వారా ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ప్రతి రోజూ ట్రెయిన్, గూడ్స్ వచ్చిన ప్రతీ సారి రైల్వే గేట్ 50 నుంచి 60 సార్లు గేట్ వేయడం ద్వారా గేట్ తెరవడానికి 40 నిముషాలు పడుతుంది. ఈ సమయము లో అంబులెన్స్‌లు ఆగి రోగుల కు సరి అయిన సమయంలో వైద్యము అందక మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వము ప్రధాన మంత్రి ఘతి శక్తి ద్వారా నిధులు కేటాయించడం జరిగింది కావున త్వరగా ఈ సమస్యకు బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ఎం పీ, ఎమ్ ఎల్ఏకు వినతిపత్రం యువ్వడము జరిగింది. అందుకు ఎమ్‌పి త్వరగా ఈ సమస్యకు పరిష్కారము లభిస్తుంది అని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచర్ల కాసులు,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,పట్టణ ఓబిసి మోర్చ అధ్యక్షులు కొప్పుల నర్సింహులు పాల్గొనడం జరిగింది.

# 'తొలి అడుగు'ను విజయవంతం చేయండి

**యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రామబ్రహ్మం**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కూటమి ఏడాది పాలనలో సాధించిన విజయాలపై చేపట్టిన సుపరి పాలన "తొలిఅడుగు" కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రామబ్రహ్మం కోరారు. శనివారం చీమకుర్తి పట్టణంలోని తూర్పు బజార్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద యూనిట్ ఇన్చార్జి ఎడ్లపల్లి రామబ్రహ్మం యూనిట్ పరిధిలోని 18వ బూతులో " సుపరి పాలన-తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది పాలనలో సాధించిన విజయాలపై కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో ప్రజల అభిప్రాయాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ రమణయ్య, గొల్లపూడి సుబ్బారావు, ఏ. శేషయ్య, కె.గంగాధర్, జి. కోటు, ఇ. నారాయణ, ఎస్. నాగరాజు, బూత్ ఇన్ ఛార్జ్ లు ఫణి, ఈశ్వర్, 3వ వార్డ్ ప్రెసిడెంట్ ఎం. చిరంజీవి, శివ, వెంకటేశ్వర్లు, కరుణాకర్ రెడ్డి, పిచ్చి వీరయ్య, సురేష్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న సమ్మెను జయప్రదం చేయాలి

**- ఏఐటియుసి నేత పాలపర్తి మస్తాన్‌రావు**



పామూరు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా జులై 9న జరగనున్న కార్మిక సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు పిలుపునిచ్చారు. శనివారం పామూరులోని గుజ్జుల ఎలమందారెడ్డి భవనం వద్ద కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, అప్రెంటిస్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించి అన్ని ప్రైవేటు సంస్థల్లో అమలు చేయాలి అన్నారు.ఎన్పీఎస్, సిపిఎస్‌లను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలన్నారు. ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బందికి కనీస వేతనాలు, పీఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ లాభాలు కల్పించాలి. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వాలి. ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని కల్పించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, సిపిఐ పామూరు మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వజ్రాల సుబ్బారావు, ప్రసాద్, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్‌ను కలసిన నాగరాజు



పొదిలి, మేజర్‌న్యూస్: నాగరాజు బాగున్నావా అంటూ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆప్యాయంగా పలకరించారు. మార్కాపురం జలజీవన్ మిషన్ శంకుస్థాపన కార్య క్రమానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ను కనిగిరి నియో జకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరికూటి నాగరాజు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితుల గురించి నాగరాజును అడిగి తెలుసుకున్నారు.





## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయడానికి వ్యతిరేకిస్తూ ప్రధానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని సీపీఐ కనిగిరి మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485 కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వవిధానాలను తీసుకోస్తున్నదని విమ ర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను మరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమేనని అన్నారు. గతంలో చంద్ర బాబునాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది ఎం.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, యేరువారిపల్లి శాఖ కార్యదర్శి యు వెలుగొండయ్య, విద్యార్థి యువజన సంఘం నాయకులు పుట్టా సుబ్బారావు, సిహెచ్ పవన్ కళ్యాణ్, ఎలమంద రెడ్డి కాలనీ నాయకులు అంకమ్మ, అన్నపూర్ణ, ఆదిలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొమరోలు, మేజర్‌న్యూస్: నేడు ఆదివారం రెడ్డిచర్ల, బ్రాహ్మణపల్లె రెండు గ్రామ పంచాయతీలలో స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. రెడ్డిచర్ల, బ్రాహ్మణపల్లె గ్రామపంచాయతీల పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పనుల కారణంగా ఉదయం 8గంటల నుండి 11:30 గంటల వరకు మూడున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలియజేశారు. కొత్త లైన్లు వేసే కారణంగా విద్యుత్కు అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు గమనించి, సహకరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

## పాతకక్షల నేపథ్యంలో ఒకరి దారుణహత్య



పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల పాత కక్షల నేపథ్యం లో ఒక వ్యక్తిని కత్తులతో దాడి చేసి నరికిన సంఘటన పెద్ద దోర్నాలమండలంలోని నల్లగుంట్ల గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన భైరవబోయిన. వెంకటేశ్వర్లు 37 సంవత్సరాలు అనే వ్యక్తిని పాత కక్షల నేపథ్యంలో శుక్రవారం రాత్రి పీర్ల పండగ సందర్భంగా పీర్లు ఉత్సవాల్లో ఉండగా ప్రత్యర్థి వర్గం కత్తులతో నరికి చంపిన సంఘటన జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం ముద్దు. వెంకటేశ్వర్లును, చంపిన కేసులో భైరవబోయిన వెంకటే శ్వర్లు ముద్దాయి ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు అయిన భైరబోయిన వెంకటేశ్వర్లు, పీర్ల పండుగ సందర్భంగా రాత్రి మొహరం పండుగ గ్రామ ఉత్సవం జరుగుతుండగా కాపు కాచిన ప్రత్యర్ధి వర్గం భైరవబోయిన వెంకటేశ్వర్లు పై కత్తులతో దాడి చేసి నరికి చంపిన సంఘటన జరిగింది.. సమాచారం అందిన వెంటనే మార్కాపురం డిఎస్పి. నాగరాజు ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు, దోర్నాల ఎస్ఐ వి .మహేష్, లు మాట్లాడుతూ పాత కక్షల నేపథ్యంలో. ఈ హత్య జరిగిందని, తెలిపారు. తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

## హలో మాదిగ.. ఛలో ఒంగోలు



చీమకుర్తి, మేజరన్యూస్: జులై 7న ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో ఒంగోలులో జరిగే "మాదిగ మహామేళాను" జయప్రదం చేయాలని కోరుతూ శనివారం చీమకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల ఎంఆర్‌పిఎస్ కమిటీ బృందం బి.రాజు పి.చిన్నా నతానియేలు, బి.మరియదాసు ఎం.సుధాకర్, జడ మరియదాసు ఎం.సామేలు, ఇ.రవి, జి.సిమోను జె.బాలరాజు, బి.లోకయ్య, జి.కామేష్, ఆర్.రాజారావు, జీ.యేసు, ఎం.అంకయ్య, కె.సుధాకర్, టి.మత్తయ్య, బి భాస్కరరావు, జి.సాల్మన్, జి.ప్రకాశం, జె.రోశయ్య, కోటేష్ కిషోర్ ఉన్నారు.

## ఘనంగా రావూరి భరద్వాజ్ జయంతి వేడుకలు


పంగులూరు, మేజర్‌న్యూస్: సమాజంను చైతన్య పరిచే నవలలు రచించి, ప్రజలను ప్రభావితం చేసిన ఘనత విశ్వబ్రాహ్మణ లెజెండరీ, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ రావూరి భరద్వాజ దేనని బాపట్ల జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘ యువజన నాయకులు మోగంటి అనిల్ అన్నారు. శనివారం మండల కేంద్రం పంగులూరులో నూతన విశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భరద్వాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, నూతన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు రవిచంద్ర చారి, ఉపాధ్యక్షులు కందుకూరి మల్లికార్జున రావు, మచ్చ రమేష్ బాబు, కోటపాటి శ్రీనివాసరావు, నరేష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సుపరిపాలన సాధ్యం

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముందుగా గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్యవైశ్య సోదరులతో ఆత్మీయ సమావేశం అయ్యారు. అనంతరం రాచర్ల మండలంలోని నెమలిగుండ్ల రంగ నాయక స్వామి వారి ఆలయాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డితో కలిసి సందర్శించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో చర్చించారు. అంతకు ముందు ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొని అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి గిద్దలూరు పట్టణం నుండి పాములపల్లె గ్రామానికి రూ.1కోటి 80లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ప్రారంభించారు. 16వ వార్డులో 39 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ఎంపీ మాగుంట ప్రారంభించారు. గిద్దలూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం 16వ వార్డులో నిర్వహించిన "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం లో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణి చేసి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 నెలల వ్యవధిలో నిరుద్యోగులకు నిరుద్యోగ



భృతి సీఎం చంద్రబాబు అందిస్తున్నారని అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని 18 మండలాలు 570కి పైగా గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు జల జీవన మిషన్ పథకం కింద రూ.1290కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టును ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారని, అలానే గిద్దలూరులో నీటిఎద్దడిని నిర్మూలించేందుకు రూ. 160 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని, సగిలేరు వాగు ముంపు ప్రాంతంలో రక్షణ గోడ ఏర్పాటు చేయటం, పట్టణంలో సి.సి రోడ్ల నిర్మాణం కోసం రూ. 30 కోట్లు కేటాయించడం జరిగిందని ఎంపీ మాగుంట అన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపాలిటీచైర్మన్ పాములవెంకట సుబ్బయ్య, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, కొత్తపల్లి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగా బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుప్పా రంగసాయి పట్టణ అధ్యక్షులు శానేశా వలి, స్థానిక నాయకులు పల్లె శ్రీనివాసరెడ్డి, సయ్యద్ నాయబ్ రసూల్, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, నాయ కులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## 10న 'మెగా పేరెంట్ - టీచర్' సమావేశాన్ని విజయవంతం చేయాలి

### – జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ గోపాలకృష్ణ –




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్ – టీచర్ మీటింగును విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రిన్సిపాళ్లను, ప్రధానోపాధ్యాయులను, విద్యాశాఖ అధికారులను శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

## కంచర్ల రామయ్యకు ఘన నివాళి

### కంచర్ల శ్రీకాంత్‌ను పరామర్శించిన యారవ శ్రీనివాస్

పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధినేత, రాష్ట్ర



శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ తండ్రి కీర్తిశేషులు కంచర్ల రామయ్య చిత్రపటానికి కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచర్ల రామయ్య విద్యా రంగానికి చేసిన సేవలు అమోఘం. ఆయన విలువలతో ఎంతో మంది ప్రేరణ పొందారు అని అన్నారు. అనంతరం కంచర్ల శ్రీకాంత్‌ను కలిసి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## 12, 13 తేదీల్లో బ్యాడ్మింటన్ ఎంపికలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు ఈనెల 12, 13 తేదీల్లో ఒంగోలు మంగమూరు రోడ్డులోని లార్డ్ శ్రీకృష్ణ అకాడమిలో జరుగుతాయని జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు జె.ఎస్.లక్ష్మణరెడ్డి, జిల్లా కార్యదర్శి పి.విజయ్‌కృష్ణ వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి మురళీకృష్ణ తెలిపారు. అండర్ 11, 13, 15, 17, 19 వయస్సు విభాగాల బాలబాలికలతో పాటు సీనియర్ మహిళ, పురుషులకు ఈ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్‌కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రంతో ఈనెల 10వ తేదీ సాయంత్రం 6 గంటల్లోపు ఫోన్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటుచేశామని వివరాలకు9398260109కు సంప్రదించాలన్నారు.





## ఇంటింటికి ఎమ్మెల్యే జనార్ధన్

### ఉత్సాహంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' 50, 2 డివిజన్లలో పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ఒంగోలులో ఉత్సాహంగా కొనసాగుతోంది. స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రతీ రోజు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. శనివారం 50వ డివిజన్ నెహ్రూ నగర్, 2వ డివిజన్ బిలాల్ నగర్‌లో పాల్గొని ఇంటింటికి పర్యటించారు. ఏడాది సుపరిపాలనపై ముద్రించిన కరపత్రాలను డివిజన్ ప్రజలకు అందజేశారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపా ఐదేళ్ల పాలనలో ఒంగోలు అభివృద్ధిలో



కుంటుపడిందన్నారు. నాడు 2014 టిడిపి హాయంలోనే జరిగిన అభివృద్ధి పనులే నేడు కూడా కనిపిస్తున్నాయన్నారు. మళ్లీ ప్రజల ఆశీస్సులలో అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలోనే ఒంగోలులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రతీ డివిజన్‌లో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తామని, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.









## ఆవులమందలో 'సుపరిపాలన తొలి అడుగు'

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి ఆదేశాల మేరకు శనివారం కురిచేడు మండలం, ఆవులమందలో 'సుపరిపాలన తొలి అడుగు'లో టిడిపి యువ నాయకులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఇతర నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంచిన పెన్షన్, చదివే పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, రాబోయే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, గోకులం షెడ్లు, బీసీ, ఎస్సీ, కాపు, కమ్మ కార్పొరేషన్



రుణాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలను ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవులమంద పంచాయతీ సర్పంచ్ చలంచర్ల కావేరి, మాజీ వైస్ ప్రెసిడెంట్ నక్కకోటి వీరయ్య, మాజీ ఎంపిపి గడ్డం బాలయ్య, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్‌వలి, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం కోటి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, దాసరి రవి, చలంచర్ల ఆదినారాయణ, గొట్టిపాటి రామయ్య, నక్కా ఆదినారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలి: సిఐటియు



గిద్దలూరు ముఠా, మునిసిపల్, ఆటో స్టాండ్ దగ్గర ప్రచారం చేస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ సం దర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మార్చేం దుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెను గిద్దలూరు పట్టణంలో ఉన్న కార్మికులు ఉద్యోగులు అందరూ సమ్మెను జయ ప్రదం చేయాలని కోరారు. ముఠా కార్మికులకు సంక్షే మ బోర్డులు ఏర్పాటు చేయాలని, రవాణా రంగ కార్మికులపై పెంచిన చలానాలను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులం దరినీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరు ద్ధరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతాలో సిఐటియు జిల్లా నాయకులు డీకేఎం రఫీ పి రూబిన్ మాట్లాడు తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయా లని, ఉపాధి హామీ పనిని 200 రోజులు అమలు చేయాలని కనీస కూలి రోజుకు 600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఠా కార్మికులు, మున్సిపల్ కార్మికులు, ఆటో కార్మికులు సిఐటియు నాయకులు టీ ఆవులయ్య, పి నాగరాజ్ పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని ఐటి వరం గ్రామంలో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని శనివారం యర్రగొం డపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మండల నాయకులు విద్యుత్ అధికారులు పరిశీలించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సహకారంతో సబ్ స్టేషన్ మంజూరు అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుండడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సబ్ స్టేషన్ శంకుస్థాపన ఈ నెల 11వ తేదీన విద్యుత్ శాఖ మంత్రి గొట్ట పాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటి వరం టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నాగూర్‌బాషా జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు వైఎస్సార్సీపీ కార్యాలయంలో ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ నాగూర్ భాష 30వ పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. కేక్ కట్ చేసి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గట్లా విజయ భాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, నాయబ్ రసూల్, షేక్ గయాజ్, గడ్డం వెంకట కృష్ణ రెడ్డి, కోట వెంకటకృష్ణా రెడ్డి, దండు నారాయణరెడ్డి, షేక్ రసూల్, కాలేషా, మాలకొండా రెడ్డి, బాలకృష్ణ, షేక్ ఖాజావలి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: గిరిజన బాలికల కోసం యర్రగొండపాలెం నూతన వసతి గృహం ప్రారంభించబడింది. ఈ వసతి గృహం గిరిజన కళాశాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించడానికి, వారి భవిష్యత్తును మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్డులో నూతన గిరిజన కళాశాల బాలికల హాస్టల్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. నియోజకవర్గంలోని గిరిజన విద్యార్థినులకు ఈ వసతి గృహం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నూతనంగా ప్రారంభించిన వసతి గృహం గదులకు మెటీరియల్‌ను పరిశీలించారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. వసతి గృహాలు, వంటశాల గదులను పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచాలన్నదే తమ సంకల్పమని, ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.సరైన అవకాశాలు కల్పిస్తే గిరిజన విద్యార్థులు బాగా రాణించగలరని అన్నారు. ఈ సందర్భంగా వసతి గృహ ఏర్పాటుకు సహకరించిన సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, గుమ్మడి సంధ్యా రాణి, డోలా బాల వీరాంజనేయ స్వామికి ధన్యవాదాలు తెలిపారు.



## కేంద్రీయ విద్యాలయంలో మిగిలిన సీట్లకు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు: ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాజంపల్లి కేంద్రీయ విద్యాలయం నందు 2025–26 విద్యా సంవత్సరానికి గాను 4, 9, 10వ తరగతికి మిగిలిన సీట్లకు ఈనెల 7వ తేదీ నుండి 10వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు (ఆఫ్ లైన్ మూడ్‌లో) దరఖాస్తు చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ తెలిపారు. అన్ని పని దినాలలో కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి నందు తప్పనిసరిగా 10వ తేదీ సాయంత్రం 4 లోపు సమర్పించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఐఈఈఆర్‌డి సంస్థ చైర్మన్ కిరణ్ చందు అన్నారు. ముండ్లమూరులో శనివారం ఐఈఈఆర్‌డి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి తాతపూడి తెల్ల య్య ఇంటివద్ద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరికి మొక్కలను అందించడంతోపాటు వాటికి అవసరమయ్యే ఖర్చులను కూడా సమస్త భరిస్తుందని కిరణ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో సమస్త ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మున్సిపల్ రంగంలో సమస్యలు పేరు కుపోయాయని ఆ సమస్యను పరిష్కరి ంచాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే హనుమంతరావు కోరా రు. శనివారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రాలు సమర్పించడం ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఇంజనీరింగ్ విభాగంలో ఒప్పంద కార్మికుల వేతనాలు పెంచాలని వారికి కూడా సంక్షేమ పథకాలు అర్హత కల్పించాలని ఆయన కోరారు. మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న అన్ని రకాల సిబ్బందికి రూ.24500లు జీతం జీవో నెంబర్ 36 ప్రకారం చెల్లించాలన్నారు. మున్సిపల్ పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలు, రిటైర్మెంట్ అయినా కార్మికులకు గ్రాట్యుటీ సత్వరమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో కూటమి ప్రభుత్వంపై దశలవారీగా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐటీయుసి నాయకులు సింగరకొండ శ్రీను, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు ఇత్తడి ఏర్పియా, దావీదు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



## చుండూరు మండల నూతన కార్యవర్గం

చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: జాతీయ తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు చుండూరు మండల తెలుగుదేశం పార్టీ కార్య వర్గ సభ్యులను నియమించడం జరిగింది. నూతనంగా నియమి తులైనమండల పార్టీ అధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, ఉపాధ్యక్షుడుగా మారిశెట్టి వెంకట రామయ్య,ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి అనిల్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు గా తోట శ్రీనివాసరావు, పఠాన్ బుడే(అజీజ్ ఖాన్),రామిరెడ్డి సాంబిరెడ్డి,కార్యదర్శులు గా ఘంటా నరేష్, మాణికల బసవయ్య, రావి సునీత, కోశాధికారి గాంతాడిశెట్టి మురళీకృష్ణ, క్లస్టర్ కమిటీ కన్వీనర్లుగా చుండూరు మండలం 2వ క్లస్టర్ కన్వీనర్ కావూరు శ్రీనివాసరావు చుండూరు మండల అనుబంధ విభాగ అధ్యక్షులు తెలుగు రైతు రావిశెట్టి శ్రీనివాసరావు,యస్ సి సెల్ చందోలు జాన్,బి సి సెల్ మవరపు శ్రీమాన్‌యస్‌టీ సెల్ పాలపర్తి సుబ్బారావు ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నూతనంగా నియమితులైన వారందరికీ అభినందనలు తెలిపారు. చుండూరు మండల తెలుగు దేశం పార్టీ బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేసారు.




## 'సుపరిపాలనలో తొలి అడుగు'

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దేశంలోని ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను అన్నారు. మండలంలోని పూరిమెట్ల, భీమవరం గ్రామాల్లో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వానికి సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళని రెండిటిని రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సుంకర రాఘవరెడ్డి ఎంపీటీసీ చింతపల్లి వెంకటేశ్వరరావు, అబ్బూరి గోవిందయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలతోనే సమాజ మనుగడ



దర్శి, మేజర్‌న్యూస్: సమాజ మనుగడ మొక్కల పైనే ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని దరిశి సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్ రెడ్డి కోరారు. కోర్టు భవనాల సముదాయ ప్రాం గణంలో శనివారం న్యాయమూర్తులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద కార్యాలయాల వద్ద పొలాల్లో మొక్కలు నాటి సంరక్షించినట్లయితే భావిభారత పౌరుల అభివృద్ధికి దోహదపడతాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జి జే.సీతా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడినట్లయితే వాతావరణ ంలో సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల ఆవశ్యకతను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దొనేపూడి(కోటిపల్లి) గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం దోనేపూడి,కోటిపల్లి గ్రామము లోని ఇంటి ఇంటికివెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద బాధ్యత ఉందన్నారు. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభి వృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావలన్నారు మీరు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కార్మికవర్గాన్ని కట్టు బానిస లు గా మార్చే నాలుగులేబర్ కోడ్ ను రద్దు చేయాలని జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి బి.అగస్టీన్ కోరారు. శనివారం వేమూరు లో పంచాయతీ కార్మికుల సమావేశం లో ఆయన మాట్లాడు తూ పంచాయతీలో కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయా లని,పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21వేలు అమలు చేయా లని,132,142,680,జీవో లు అమలు చేయాలనికోరారు. వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణ మోహన్ మాట్లాడు తూ కార్మికులు రోజుకు పది గంటలు పని చేయాలని మంత్రి వర్గం చేసిన తీర్మానం వెనక్కి అతీసుకోవాలని టెండర్ల పై హైకోర్టు ఇచ్చిన తీర్పు ను అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశ వ్యాప్తంగా జులై 9 న జరిగే సమ్మె లో గ్రామ పంచాయతీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం వేమూరు పంచాయతీ కార్యాలయం పంచా యతీ ఇంచార్జ్ కార్యదర్శి డి. నవ రాణి కి సమ్మె నోటీస్ అందజే శారు. కార్యక్రమం లో పంచాయతీ కార్మికులు గాలి రాంబాబు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకలతో మెడబలిమికి ఘన సత్కారం

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగు యువత మాజీ అధ్యక్షుడు, గోశాల చైర్మన్ మెడబలిమి వెంకట్రావు జన్మదిన వేడుకలు శనివారం డాక్టర్ ముక్కు కవిత గోశాలలో ఘనంగా జరిగాయి. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సన్నిహితుడిగా సేవలందిస్తున్న వెంకట్రావును అభిమా నులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి తినిపించారు. స్వార్థం లేని సేవకు వెంకట్రావు ఉదాహరణ. పార్టీకి నిబద్ధతగా నిలిచిన నేత అని ప్రశంసలు కురిపించారు. ఈ వేడుకను మెడ బలిమి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ చౌదరి, ముఖేష్, లక్ష్మణ్, అభిషేక్, నవీన్, జాన్, బాలనారాయణ, సంతోష్, శివ, బాలకృష్ణ, రవి, చందన, ప్రతాప్‌సింహారెడ్డి, భూమి తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానానికి కెసిపి సిమెంట్ అధినేత్రి ఇందిరాదత్తు రూ.2 లక్షలు విరాళం

పామూరు, మేజర్‌న్యూస్: గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 10న పట్టణంలోని సాయిబాబా దేవస్థానంలో నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి రూ.2 లక్షల విరాళం అందింది. కెసిపి సిమెంట్ అధినేత ఇందిరాదత్తు దేవస్థాన ఛైర్మన్ పబ్బతి వెంకట సుబ్బయ్యకు ఈ నిధులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల కోసం జరిగే మహా అన్నదానానికి మద్దతుగా ఈ విరాళాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ వేడుకల్లో ఈసారి సుమారు 4 వేల మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నదానంతో పాటు పలు భక్తి కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్టు దేవస్థాన కమిటీ చైర్మన్ పబ్బతి వెంకటసుబ్బయ్య తెలిపారు.

## లోక్‌అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాల మేరకు శనివారం గిద్దలూరు కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే విలువైన సమయం, ధనం, వ్యయ ప్రయాసాలకు లోను కాకుండా, సమస్యలను పరిష్కరించు కోవల సినదిగా గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు నందు పిలుపునిచ్చారు. అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాసు కె.భరత్ చంద్ర మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులకు రిజిస్టర్ అయిన కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని, అప్పీలు లేని అవార్డును పొందవలసినదిగా తెలియజేశారు. గిద్దలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.ఎన్.శేషశయనారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తరువాత జరిగిన జాతీయ లోక్ అదాలత్ నందు కేసులను రెండు బెంచీలు ఏర్పాటు చేసి పరిష్కరించడం జరిగినది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ.ఓంకార్ సివిల్ బెంచ్‌కు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా, మెంబర్లుగా ఏ.ఆనంద్ కుమార్, ఎస్కె ఫాజిల్ వ్యవహరించారు. అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె.భరత్ చంద్ర ప్రిసైడింగ్ ఆఫీసరుగా, మెంబర్లుగా మోడి. పిచ్చయ్య, వి.వి.ఎన్.సుధీర్ కుమార్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు ,పారా లీగల్ వాలంటర్ అద్దంకి. మధుసూధ న రావు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు. సివిల్ కేసులు. నగదు వసూలు కేసులు 16, డిక్రీ అమలు కేసులు 9,పార్టీషన్ కేసు 1 ,స్పెసిఫిక్ పర్ ఫామెన్స్ 1, పర్మనెంట్ ఇంజక్షన్ 3, బి.యస్.ఎన్.ల్ కేసులు 10, సివిల్ కేసులు మొత్తం 40, కక్షి దారులకు అందిన మొత్తం 1,07,83,154 రూపాయలు, క్రిమినల్ కేసులు ఐసిపి, బిఎన్ఎస్ సెక్షన్స్ 62 కేసులు, ఎస్ఫైస్ కేసులు 21, భరణం, గృహహింస కేసులు 10, చెక్ బౌన్స్ కేసులు 3, అడ్మిషన్స్ 118. మొత్తం 214 సివిల్ కేసులు, సివిల్, క్రిమినల్ మొత్తం కేసులు 254, కక్షి దారులకు అందిన మొత్తం నగదు 2,06,88,554 రూపాయలు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్సు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఆర్టీసీ డిపోను ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి సందర్శించారు. డిపోలోని టాయిలెట్స్, కార్గో సెంటర్, ఫుడ్ స్టాల్స్‌ను తనిఖీ చేశారు. ఆర్టీసీ ద్వారా అందుకున్న సేవలపై ప్రయాణికులను అడిగి తెలుసుకు న్నారు. సందర్భంగా జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి ఫ్రీ బస్సు పథకం అమలులో భాగంగా కొత్త బస్సులు, స్టాఫ్ కొరత, ఇతర ఏర్పాట్లపై జోనల్ పరిధిలోని అన్నీ బస్టాండ్లను పరిశీలిస్తున్నా మన్నారు. అవసరమైన వసతులను గుర్తించి ఈ నెల 8న జరిగే బోర్డు మీటింగ్ లో ఉం చుతామన్నారు. ముఖ్యంగా బస్టాండ్లలో ప్రయా ణికులకు అందు తున్న సేవలు, సౌకర్యాలపై నిరంతరం తనిఖీలు చేపడుతున్నామన్నారు. ప్రధానంగా పరిశుభ్రత విషయంలో ఆర్ టి ఎస్ అధికారుల నిర్లక్ష్యంగా ఉండరాదని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామికి కట్టుబడి ప్రతిష్టాత్మకంగా



అమలు చేస్తున్న ఫ్రీ బస్ పథకానికి ఆర్టీసీ సిద్ధంగా ఉన్నామని, నూతన బస్సులు, స్టాఫ్ రిక్రూట్మెంట్, మెరుగైన వసతు లు కల్పన ఇలా అన్ని సౌకర్యాలు కల్పన దృష్టి పెట్టడం జరిగిం దని చెప్పారు. ఫ్రీ బస్సు విష యంలో కూడా మహిళల నుంచి అభిప్రా యాలను స్వీకరించి వారు ఆశించిన రీతిలో ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్యామల, ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, బిజెపి జాతీయ కౌన్సిలర్ సభ్యుడు మువ్వల వెంకటరమణా రావు, కుమార్, ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## వాకర్స్ అసోసియేషన్స్ సేవలు అభినందనీయం

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ అండ్ పియం హైస్కూల్ విద్యార్థులకు 27 వేలు రూపాయలు విలువగల 300 భోజన స్టీల్ ప్లేట్లను అందజేశారు. హెచ్ఎం సాల్మన్ మాట్లాడుతూ స్టీల్ ప్లేట్లు లేవని గుర్తించిన వెంటనే వాకర్స్ సభ్యులు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. వాకర్స్ క్లబ్ ద్వారా ఆరుపదుల వయసులో అందిస్తున్న సేవలు ఆదర్శమని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, సురేష్, వలివేటి మురళీకృష్ణ, రమేష్ నారాయణ, కృష్ణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ఏడాది పాలనలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత

దర్శి, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వంలో ఇంట్లో ఇద్దరు పిల్లలకు అమ్మ ఒడి ఇస్తామని మాట చెప్పి ఒక్కరికి మాత్రమే ఇచ్చారని ఇచ్చిన మాటను జగన్ రెడ్డి తప్పడని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు శనివారం దర్శి మండలం, కొత్తపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగుకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలుపుకునే నాయకుడు చంద్రబాబు అని ఆయన అన్నారు. తల్లికి వందనం అమలుతో అక్క చెల్లెమ్మల మొహంలో ఆనందం కనిపిస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెంచి ఇస్తున్న పెన్షన్లు, చదివే పిల్లలు అందరికీ ఇచ్చిన తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, క్లస్టర్లు నానబాల అంకయ్య, రూపీనేని రామారావు, టిడిపి నాయకులు సంగా తిరుపతి రావు, ఎలుగొండారెడ్డి, ఫణిదపు వెంకట్రామయ్య, బెల్లం శ్రీను, రావి శ్రీను, వాసు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, కొత్తపల్లి గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ భద్రతే లక్ష్యం: ఎస్పీ



- సైబర్ మోసాలపై గ్రామీణస్థాయిలో చైతన్యం అవసరం
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- పాఠశాలల్లో గుడ్ టచ్ -బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమాలు
- పోలీస్ స్టేషన్ - ప్రజల న్యాయానికి మొదటి మెట్టు కావాలి
- పామూరు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ దామోదర్ సందర్శన

పామూరు, మేజర్ న్యూస్ : పోలీస్ అనేది కేవలం శక్తి ప్రదర్శనకే కాదు, మానవీయ స్పర్శతో ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యం అని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్పష్టం చేశారు. శనివారం పామూరు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, కేసుల స్థితిగతులు, రికార్డులు, ఫిర్యాదుల విచారణ విధానాన్ని సమీక్షించారు. పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయం ఆలస్యం అయితే న్యాయం కాదు అనే తత్వంతో కేసుల పరిష్కారానికి సమయం నిర్ణయించాలన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ స్థాయిలో చైతన్య



కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అపరిచితుల ఫోన్లు, తక్కువ వడ్డీ రుణాలు, బహుమతుల పేరిట వచ్చే లింకులన్నీ మోసాలే' అని హెచ్చరించారు. రహదారి భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం వంటి ప్రమాదకర ప్రవృత్తులపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ మాదక ద్రవ్యాల ముప్పు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని స్పష్టం చేశారు. యువతను చట్ట సన్నద్ధంగా బాధ్యతాయుతంగా తీర్చిదిద్దే బాధ్యతను పోలీస్ శాఖ తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని గెలవాలంటే స్పందన వేగంగా ఉండాలి అన్నారు. పోలీసింగ్ అంటే ప్రజల భద్రత కోసం నిరంతరం పని చేసే సేవా విధానం అన్నారు. ఈ తనిఖీలో కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, సీఐ బీమా నాయక్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## దేవరపాలెం పైలట్ గ్రామంలో రీసర్వే

చీమకుర్తి, మేజరన్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "భూముల రీ సర్వే ప్రాజెక్ట్" ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. అందు లో భాగంగా చీమకుర్తి మండలం, పైలెట్ గ్రామము గా దేవరపాలెం గ్రామము ను ఎంపిక చేసి యున్నారు. దేవరపాలెం గ్రామము నందు రీ సర్వే టీంలను" నియమించి వారి ద్వార భూములను కొలతలు వేయడము జరిగి యున్నది. దేవరపాలెం గ్రామము నకు 13 నోటిఫికేషన్ ను జాయింట్ కలెక్టర్, ప్రకాశం జిల్లా ప్రకటించి యున్నారు. శనివారం దేవరపాలెం గ్రామ పంచా యతీ కార్యాలయము నందు తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య ఆధ్వర్యము లో గ్రామ సభను నిర్వహించడమైనది. ఈ గ్రామ సభ నందు డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిష్టరు (DLR) నందు ఉన్న రైతులకు వారికి కేటాయించిన యల్.పి. యం(LPM) నెంబరు మరియు విస్తీర్ణం(Ac) ను చదివి వినిపించి యున్నా రు. గ్రామ సభలో తహసీల్దారు, ఆర్.బ్రహ్మయ్య, రీ సర్వే ఉప తహసీల్దారు పి.అరుణ, మండల సర్వేయర్ కె. హెరాల్డ్ మోజేష్, మండల రెవిన్యు ఇన్స్పెక్టర్ యం. మౌనిక శ్రీ లక్ష్మి , గ్రామ రెవిన్యు అధికారి కె. చంద్ర శేఖర్, గ్రామ సర్వేయర్ డి.శ్రీకర్ మరియు దేవరపాలెం గ్రామ ప్రజలు హాజరు అయి వున్నారు.

## లోక్ అదాలత్‌లో 513 కేసులు పరిష్కారం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 513 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. రూపశ్రీ తెలిపారు. ఈసందర్భంగా క్రిమినల్ కేసులు 215, సివిల్ కేసులు 29, భరణం కేసులు 2,ఎస్ టి సి 267 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు. కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని రాజీ మార్గమే రాజ మార్గం అని లోక్ అదాలత్‌లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే అని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి జడ్జి బి.రూపశ్రీ అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సదరం స్లాట్ ఓపెన్ కాక ఇక్కట్లు

**- ఓటిపి వచ్చినా వెబ్‌సైట్ కదలలేదు**

పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రారంభించిన సదరం పథకానికి సంబంధించి స్లాట్ బుకింగ్ సేవలు మొదలవుతాయన్న ప్రకటనే తప్ప, అందుబాటులో మాత్రం రావడం లేదు. ఏడో తేదీ నుంచి పరిశీలన జరుగుతుందని అధికారులు తెలిపినా, సైట్ ఓపెన్ కాకపోవడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆధార్ నెంబర్ నమోదు చేసి, ఓటిపి వచ్చిన తర్వాత సమాచారం నమోదు చేసే దశలోనే సైట్ హ్యాంగ్ అవుతుంది. దాంతో గ్రామ సచివాలయాల వద్ద, నెట్‌సెంటర్ల వద్ద లబ్ధిదారులు కళ్లు చెదిరేలా ఎదురుచూశారు. ఉదయం నుండి సాయంత్రం దాకా నిల్చున్నా చివరికి నిరాశపడ్డారు. స్లాట్ వదిలినా అందులో వివరాలు ఎంటర్ చేయగలిగే స్థాయిలో సైట్ పనిచేయకపోవడంతో సర్వర్ సమస్యలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓటిపి వచ్చింది కానీ రిజిస్ట్రేషన్ అవ్వడం లేదు. మళ్లీ రీబుక్ చేయమంటున్నారు. ఇదంతా మాకు పెద్ద తలనొప్పి అయింది అని పలువురు లబ్ధిదారులు వాపోయారు.



## ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్సీ తూమాటి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని బాపట్ల జిల్లా వైసీపీ పరిశీలకులు, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. శనివారం రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని నేతలు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున హాజరయ్యారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యాతం మేరి బాబు, మండల నాయకులు రాఘవ, అధ్యక్షులు, చీరాల, వేటపాలెం మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సుకే పోలీస్ వ్యవస్థ: సిఐ అస్సాన్




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రజల శ్రేయస్సు కొరకే పోలీస్ వ్యవస్థ వున్నది అంటూ త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాన్ అన్నారు. మండలోని దుపాడు గ్రామ పంచాయితీలోని దివ్వేపల్లి గ్రామంలో కొందరు రైతులు తమ పొలాన్ని వేరే గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమ చేశారని తమకు న్యాయం చేయాలనీ పురుగు మందు డబ్బాలతో సామాజిక మధ్యమాలో ప్రచారం చేయడం జరిగింది. దానికి సంబందించిన వివరాలను స్థానిక సర్కిల్ కార్యాలయం శనివారం పోలీసులు వివరించారు. పాగోలు శివకుమార్ కుటుంబ సభ్యులు దుపాడు రెవిన్యూలో కొంత భూమిని కొనుగోలు చేయడం జరిగింది. ఆభూమిని ఆ గ్రామానికి చెందిన కొందరు రైతులు కొన్ని రోజులు పశువుల నిలుపుదల కొరకు వాడుకొంటున్నారు. ఈ మధ్య కాలంలో శివకుమార్ తన పొలాన్ని రెవిన్యూ ద్వారా కొలత వేయించి హద్దులను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. హద్దులు వేసీ కంచె వేయిస్తూ ఉండగా రైతులు అడ్డుకునారు క్రమంలో రైతులు అడ్డుకున్నారు. దానిపై పాగోలు శివకుమార్ పిర్యాదు చేసారు. దానిపై రైతులను విచారించిగా రిజిస్టర్ పత్రాలు ఇవ్వడానికి జరిగింది. కొలత వేయించి కంచె వేసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని కొందరు అడ్డుకొనగా శివకుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు గ్రామస్థులపై కేసు నమోదు చేయడం జరిగింది. దేనిపై రైతుల వద్ద, శివ కుమార్ వద్ద వున్నా పత్రాలు రావాలని కోరగా శివకుమార్ మాత్రమే తీసుకువచ్చారు. గ్రామస్థులవద్ద భూమికి సంబందించిన ఎటువంటి పత్రాలు తమ వద్దకు తీసుకురాలేదు. గ్రామస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని అడ్డుకునే హక్కు ఎవరికి లేదని తెలపడం జరిగిందని అస్సాన్ తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేకం చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్థులను గొడవకు పూరీగోలిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశం యస్ఐ శివ బసవరాజు, పోలీస్ సిబ్బంది వున్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన మహిళ

సూర్య ప్రతినిధి బాపట్ల: సమస్యకు పరిష్కారం ఆత్మహత్య కాదని వేటపాలెం ఎస్సై జనార్ధన్ హితవు పలికినారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలోని కోనేటి నగర్ కి చెందిన వివాహిత మహిళ శనివారం ఆత్మహత్యకు యత్నించగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో త్వరిత గతిన స్పందించిన వేటపాలెం ఎస్సై జనార్ధన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మహిళ ఉన్న ప్రదేశానికి చేరుకొని ఆమెను రక్షించారు. వివరాలలోకి వెళితే వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలోని కోనేటి నగర్ కి చెందిన పొట్లూరి నందిని (27 సం.లు) కుటుంబ వివాదాల నేపథ్యంలో శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకునేందుకు ఇంటి నుంచి వెళ్లిపోయినది. ఆమె కుటుంబ సభ్యుల నుండి సమాచారం తెలుసుకున్న వేటపాలెం ఎస్సై జనార్ధన్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు త్వరితగతిన స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని జిల్లా ఐటీ కోర్ విభాగం ఇచ్చిన సమాచారంతో మహిళ ఉన్న ప్రదేశాన్ని గుర్తించినారు. వేటపాలెం ఎస్సై తన సిబ్బందితో వేగంగా ఆ ప్రదేశానికి చేరుకొని కొత్త కాలువలో పడి ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నిస్తుండగా ఆ మహిళను



కాపాడినారు. ఆమె ఆత్మ హత్యకు పాల్పడడానికి దారి తీసిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని హితవు పలికి, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆమెకు భరోసా కల్పించారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. ఆత్మహత్య చేసుకుంటే సమస్యలు పరిష్కారం కావని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం తప్పకుండా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. వేటపాలెం ఎస్సై జనార్ధన్ స్పందించిన తీరు పట్ల మహిళా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వేగంగా స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని మహిళ ప్రాణాలను కాపాడిన వేటపాలెం ఎస్సైని వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

సూర్య
www.suryaa.com



# తహసీల్దారులపై చర్యలు తీసుకోవాలి

## ఇన్‌చార్జ్ కలెక్టర్‌కి నీలం ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో జరిగిన ఎస్సీ ఎస్టీ హత్య బలవన్ మరణం కేసుల్లో బాధితుల రిలీఫ్ కొరకు రిపోర్టులు పంపని 13 మంది తహసిల్దార్‌లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గోపాలకృష్ణకు శనివారం దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. జిల్లాలో చాలా కాలంగా ఎస్సీ ఎస్టీ హత్య, బలవన్ మరణం కేసుల్లో సంబంధిత తహసిల్దార్లు కుటుంబ సభ్యుల వివరాలు ఉద్యోగం, పెన్షన్, రిలీఫ్ ఎవరికి ఇవ్వాలనే విషయంపై రిపోర్టులు పంపడం లేదన్నారు. తహసీల్దార్ల అలసత్వం వలన విధినిర్వహణలో నిర్లక్ష్యం వలన ఎస్సీ ఎస్టీ హత్య కేసు బాధితులకు రెండు నెలల్లో ఇవ్వవలసిన రిలీఫ్ పోలీస్ రిపోర్టులు వచ్చిన మంజూరు కావడం లేదన్నారు. కలెక్టరేట్ నుండి రిపోర్టులు పంపమని సంబంధిత తహసిల్దారులకు రిమాండర్ పంపించిన తాసిల్దార్లు లెక్కచేయడం లేదన్నారు. అందువలన కుటుంబ జీవనాధారం కోల్పోయిన భార్యలకు ఎస్సీ ఎస్టీ మంత్రి పెన్షన్ కూడా మంజూరు కావడం లేదన్నారు. నాగులుప్పలపాడు మండలం కేశి వారి పాలయానికి చెందిన మొల తోటి వెంకట్రావు అనే దళితుడు 2023వ సంవత్సరంలో ఒంగోలు నారాచి రెస్టారెంట్‌లో మొలతోటి వెంకట్రావు అను దళితుడు హత్యకు గురయ్యాడు. ఈ ఘటనలో నాగులుప్పలపాడు తాసిల్దారు రిపోర్టు పంపనందున భార్య మాధవికి ఎస్సీ, ఎస్టీ మంత్లీ పెన్షన్, కుమారుడికి ఉద్యోగం రాలేదన్నారు. గత సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీన కలెక్టరేట్ నుండి నాగులప్పలపాడు తహసిల్దార్ కు ఒంగోలు ఆర్డీవో ద్వారా రిపోర్టు కొరకు రిమాండర్ పెట్టిన 16 నెలలైనా తాసిల్దారు ఇంతవరకు రిపోర్ట్ పంపకపోవడం ఎస్సీ ఎస్టీ బాధిత కుటుంబానికి ఉద్దేశపూర్వకంగా ఆర్థికంగా అంటరానితనం పాటించడమేనన్నారు. అలాగే దర్శి మండలం పోతవరం గ్రామంలో కోట పేరయ్య అనే వ్యక్తి 2015లో ఇతర కులాలచే అవమానించబడి బలవన్ మరణం చెందితే కోర్రెల మీద కొర్రీలు వేస్తూ కలెక్టరేటివ్ రెవెన్యూ అధికారులు సంబంధిత దర్శి తహసిల్దారూ చనిపోయిన కోటయ్య కుటుంబంతో చదరంగం ఆట ఆడుతున్నారన్నారు. వారం రోజుల్లో రిపోర్టులు తెప్పించి రిలీఫ్ అందజేస్తామని ఇన్‌ఛార్జి కలెక్టర్ దళిత నాయకులు నీలం నాగేంద్రరావు మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవిలకు తెలిపారు.

# బొద్దుకూరపాడు నుంచి సుదూర ప్రాంతాలకు ఆర్టీసీ సౌకర్యం కల్పించాలి



పొదిలి, మేజర్‌న్యూస్: బొద్దికూరపాడు నుండి సుదూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ ప్రజలు కోరారు. శనివారం డిపో సందర్శనార్థం వచ్చిన జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. పొదిలి, ఒంగోలు, అద్దంకి డిపోల నుండి హైదరాబాదు, వంటి సుదూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మందా శాంసన్ ఎంపీటీసీ %ని%. బాల కోటయ్య, పులి ప్రసాద్రెడ్డి వైస్ ప్రెసిడెంట్, బీజేపీ నాయకులు. మువ్వల రామ సుబ్బారావు,కూటమి నాయకులు పోలంరెడ్డి రమణా రెడ్డి, వీర నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు సన్నపు రెడ్డి అంజిరెడ్డి, షేక్ బందీ సాహెబ్ మాస్టర్, షేక్ మీరావలి గ్రామ ప్రజలు కోరారు. అందుకు స్పందించిన జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డి ఆ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ శంకర్రావును ఆయన ఆదేశించారు.

# ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## విశాఖపట్నం వైకాపా విస్తృతస్థాయి సమావేశంలో కదిరి బాబురావు




కనిగిరి, మేజర్‌న్యూస్: సంవత్సర కాలంగా మహిళలకు ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం, నిరుద్యోగ భృతి,ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం రుషికొండ ఏ 1 కన్వెన్షన్ హాల్‌లో విశాఖపట్నం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ 20లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా నిరుద్యోగ యువతీ యువకులకు చంద్రబాబు నాయుడు మోసం చేశారని అన్నారు.నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదని రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి 3వేలు చొప్పున ఏడాదిలో 36వేలు ఇవ్వాలని అన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు ఇస్తామన్న 1500 అవి కూడా ఇవ్వలేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదైన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. పేద ప్రజల సంక్షేమం జగన్‌తోనే సాధ్యమని కదిరి బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు కెకె రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 9న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ ప్రాంతాలలో నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు ఇచ్చారు. శనివారం ప్రజాసంఘాల కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్నాం 29 చట్టాలను నిర్వీర్యం చేసి 4 లేబర్ కోడ్లుగా కుదించి హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, ఎనిమిది గంటల పని దినం లాంటి కనీస హక్కులు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు, కంకణాల వెంకటేశ్వర్లు, గడ్డం పిచ్చయ్య, గోగుల నారాయణ, ఉబ్బా వెంకటేశ్వర్లు, తలారి ఆదాం, జి. వందనం, యం. దాసు, టి. అంజిబాబు, జి.గోపి తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో సుమారు 155 సివిల్ వ్యాజ్యాలు, దాదాపుగా 5200 క్రిమినల్ వ్యాజ్యాలు, ప్రీ లిటిగేషన్ స్థాయిలో 17కేసులు పరిష్కరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా కక్షదారులకు మోటార్ వాహన ప్రమాద బీమా కేసుల్లోనూ, కొన్ని రకాలైన ఇతర కేసుల్లో దాదాపుగా ఎనిమిది కోట్ల రూపాయలు పరిష్కారం రూపంలో చెల్లింపులు చేయడం జరిగిందని తెలిపారు. శనివారం కేసుల పరిష్కారం కోసం ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 27 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బెంచీలలో న్యాయమూర్తులు, న్యాయవాదులు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం సహకరించిన న్యాయవాదులకు పోలీస్, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులకు, బ్యాంకు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు న్యాయ సేవాధికార సంస్థ తరపున అభినందనలు తెలియజేశారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు చీరాల డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్ అధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. డిపో సెక్రటరీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా జిల్లా ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటరావు ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైనా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతుల కోసం అనుమతులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ ద్వారా నిర్వహించాలని, ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన 11వ పిఆర్‌సిని వెంటనే చెల్లించాలన్నారు. దీంతోపాటు ఆర్టీసీ ఉద్యోగులకు పాత పద్ధతిలోని వైద్య సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమలో రవి, సునీత, సుజాత, పుష్పవల్లి, ద్రాక్షావల్లి, కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం




కనిగిరి, మేజర్‌న్యూస్: హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్, జనని ఛారిటబుల్ ట్రస్ట్‌లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఈ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ ఆళ్ళ దీప్తి సుమారు ఇరవై మంది క్యాన్సర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వీరిలో తొమ్మిది మందికి క్యాన్సర్ పరీక్షలు చేసి నలుగురిని మేరుగైన వైద్య చికిత్సల కోసం హెచ్‌సిజి ఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్‌కు సిఫారస్ చేశారు. డాక్టర్ దీప్తి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా క్యాన్సర్ సెంటర్ ఒంగోలు నందు ఉచిత వైద్యం చేయడం జరుగుతుందని కనిగిరి పరిసర ప్రాంత ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నగరంలో వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలి: బీఆర్ గౌస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని ప్రతీ డివిజన్‌లో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ బీఆర్ గౌస్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు. నగరంలోని 50 డివిజన్లలో ప్రజలు చిన్నపాటి వైద్య సమస్యలకు దగ్గర్లో ఉన్న ఆర్‌ఎంపీలను గాని, అవసరమైతే పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులను గాని సంప్రదించాల్సి వస్తుందన్నారు. ఆయా ప్రైవేటు వైద్యశాలల్లో ప్రజలు స్థాయికి మించిన ఖర్చులు భరాయించ వలసి వస్తుందని, ఆయా డివిజన్ల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయగలిగితే ప్రజలకు 24 గంటలపాటు ప్రభుత్వం వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు.

# కాలువ అభివృద్ధి పనుల పరిశీలన

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో మోపాడు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని కంబాలదిన్నె గ్రామంలో రావిచెట్టు కాలువ అభివృద్ధి పనులను శనివారం రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య పరిశీలించారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. రైతులకు కాలువల ద్వారా నిష్కంటకంగా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.